క్లుప్తంగా

పోలింగ్ కేంద్రం తనిఖీ



చెన్నంపల్లెలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

అవుకు: మండల పరిధిలోని చెన్నంపల్లెలోని పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, ఎంపీడీఓ మల్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పించాలని ఈ సదర్భంగా వారు సిబ్బందికి సూచించారు. ఫ్లోరింగ్ పనులను త్వరితగితిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్ రావు, ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు వినతి

డోన్ : డోన్‌లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ మంగళవారం విలేకరులు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ను ఆయన చాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలో ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని విలేకరులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శేఖర్, సుధాకర్, కళ్యాణ్, రాజు, శేఖర్‌రెడ్డి, తారక్, మహేష్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్‌ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం రాజయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధురాలు, భారతదేశ మొట్టమొదటి మహిళా గవర్నర్ సరోజినీ దేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకుడు శ్రీపతి, ఉపాధ్యాయులు నాగేశుడు, జహీరాబీ, మల్లికార్జున, శివశంకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటరమేష్, ఆడమ్ శైలజ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రాక్టికల్ పరీక్షలు

డోన్ టౌన్ : స్థానిక పాతపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మంగళవారం పదవ తరగతి ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సు ద్వారా స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా కోర్సు ల్యాబ్ ఎగ్జామినర్ హరూన్‌ఖాన్, ట్రైనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

బేతంచెర్ల: పది విద్యార్థులు పరీక్షల భయం వీడి ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం కావాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు మహేంద్ర, గోపినాథ్, శివ ప్రసాద్ సూచించారు. మంగళవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీధర్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. క్లబ్ సభ్యులు వీరారెడ్డి, విజయనాగరాజు, సత్తార్, మగ్బుల్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సత్కారం



పోస్టల్ ఉద్యోగిని సత్కరిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : పట్టణానికి చెందిన పోస్టల్ ఉద్యోగి చైతన్య మనోజ్‌కుమార్ ఈ నెల 8,9 తేదీల్లో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో జరిగిన ఆల్ ఇండియా పోస్టల్ బ్యాడ్మిటన్ పోటీ వెటర్న్ గ్రూప్‌లో బ్రౌంజ్ మెడల్ సాధించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక హెడ్ పోస్టాఫీసులో పోస్టు మాస్టర్ పద్మావతమ్మ అధ్యక్షతన ఆయను పోస్టల్ సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా సత్కరించారు.

తండాలో ఘనంగా దేవర

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె తండా గ్రామంలో మంగళవారం శ్రీ సేవలాల్ మహారాజ్, మారెమ్మ దేవర ఉత్సవాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ ఆదిలక్ష్మి బాయి ఆధ్వర్యంలో మహిళలు, యువతులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఉర్దూ అకడామీ, మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్లు ఖాజా, ముర్తుజావలి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి అమ్మవార్లలను దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు డుమావత్ వెంకటేష్ నాయక్, ఇంద్రనాయక్, బిజ్జానాయక్ పాల్గొన్నారు.

సమైక్య క్రైస్తవ నూతన కార్యాలయం ప్రారంభం

డోన్ టౌన్ : పట్టణంలోని సమైక్య క్రైస్తవ కమ్యూనిటీ హాల్‌లో దాతలు ఈర్లపాటి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన కార్యాలయాన్ని మంగళవారం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సమైక్య కమ్యూనిటీ కమిటీ అధ్యక్షుడు బందెల రాజు, ఉపాధ్యక్షుడు అమృత్‌రాజ్, సహాయ కార్యదర్శి జీవన్‌రాజు, చీఫ్ అడ్వైజర్ రాజశేఖర్, కోశాధికారి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట

- ప్రజాసంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం
- 1.20 కోట్లతో నిర్మించిన షాదీఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కోవెలకుంట్ల: ముస్లింల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. కోవెలకుంట్ల పట్టణ శివారులోని ఈద్గా ఆవరణలో రూ. 1.20 కోట్లతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీహాల్(షాదీఖానా)ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోచా వెంక్రటామిరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు మౌలానా నౌషాద్, యాసిన్ మౌలానా, సలాం, అబ్దుల్‌రహిమాన్ తదితరులతో కలిసి షాదీకానాను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిం పక్షపాతిగా నిలిచి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఆ రిజర్వేషన్‌తో ముస్లింలు బీసీలుగా మార్పు చెంది అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఉన్నత చదువులతో రిజర్వేషన్ సౌకర్యం పొంది ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారన్నారు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు అండగా నిలిచారన్నారు. రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ముస్లింలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, ఈర్నపాటి నాగేంద్ర, లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎల్ఐసీ రామసుబ్బారెడ్డి, ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఈఓపీఆర్డీ రాధిక, పంచాయతీరాజ్ ఏఈ చెంచయ్య, నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, ఓబుళరెడ్డి, వీరారెడ్డి, నాట్ల వెంకటేశ్వరరెడ్డి, చాంద్‌బాషా, అక్బర్‌బాషా, రాంశంకర్‌రెడ్డి, అమడాల భాస్కర్‌రెడ్డి, పోతం రాంమోహన్‌రెడ్డి, ఈర్నపాటి సుబ్బరాయుడు, మాధవరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, దశరథరామిరెడ్డి, పేరా నాగార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుంజలపాడు రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఓర్వలేకనే దుష్ప్రచారం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మంచి పనులు చేస్తుంటే టీడీపీ నాయకులు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కోవెలకుంట్లలో ఉన్న షాదీఖానను మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి తనరాజకీయ లబ్ధికోసం ఎలాంటి అనుమతులు లేకుండా 2019 సంవత్సరంలో కూల్చి వేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోవెలకుంట్ల పట్టణంలోని ముస్లింలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో రూ. 1.20 కోట్లతో నిర్మిస్తే దీనిపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. భూమి పూజ చేసిన మూడు నెలల్లో నాణ్యత ప్రమాణాలతో నిర్మించిన కాంట్రాక్టర్ ఎల్వీ సుధాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్ర పన్నుతున్నాడని, ముస్లింలు ఎవరూ బీసీ జనార్దన్‌రెడ్డి మాయమాటలు నమ్మరని తెలుసుకోవాలని హితవు పలికారు. బనగానపల్లె పట్టణంలో రూ. 69 లక్షలతో సన్మానవాటికకు ప్రహరీ ఏర్పాటు చేయించామని, రూ. 35 లక్షలు సొంత నిధులతో మసీదు నిర్మాణం చేపట్టామని, ఈద్గా నిర్మించామని, త్వరలో కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కోవెలకుంట్ల ముస్లిం మైనార్టీ కాలనీలో గ్రావెల్‌రోడ్లు, మంచి నీటి వసతి కల్పించామని వివరించారు.

వాటర్ గ్రిడ్ పథకం పనులు పూర్తి

- 15 నుంచి బేతంచెర్ల పట్టణానికి తాగునీటి సరఫరా

బేతంచెర్ల: వాటర్ గ్రిడ్ పథకం కింద రూ. 351 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి పైపులైన్ పనులు పూర్త అయ్యాయి. మండలంలోని బుగ్గానిపల్లె తాండ వద్ద ఉన్న ట్రిట్మెంట్ ఫ్లాంట్ వద్ద నుంచి ఈనెల 15 నుంచి మొదటగా బేతంచెర్ల పట్టణానికి తాగునీరు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంళవారం బుగ్గానిపల్లె గ్రామం వద్ద పైపులైన్ నిర్మాణ పనులను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, ఏఈ శేఖర్ బాబు పరిశీలించారు.

నేడు సీతారాముల విగ్రహ ప్రతిష్ట

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోట ఎస్సీ కాలనీలో జీర్ణోద్ధరణ చేపట్టిన సీతారామాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ జరుగనుంది. రూ.30 లక్షలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. మూడు రోజుల ప్రత్యేక పూజల అనంతరం శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

అవుకు తహసీల్దార్‌గా భాస్కర్

అవుకు: అవుకు నూతన తహసీల్దార్‌గా ఎస్‌బీ భాస్కర్‌ను ఉన్నతాధికారులు నియమించినట్లు మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయ సమాచారం. నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే భాస్కర్‌ను ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారు.

16 నుంచి మంత్రి బుగ్గన పర్యటన

డోన్ టౌన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ నెల 16 నుంచి 18వ తేది వరకు డోన్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్ మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం బేతంచెర్ల నుండి ప్యాపిలి మండలం పీఆర్ పల్లి గుడిపాడు గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన రహదారి, సచివాలయాన్ని మంత్రి ప్రారంభించి పాదయాత్ర చేస్తారన్నారు. అనంతరం గుట్టాలపల్లె రోడ్డును మంత్రి ప్రారంభించి కంబగిరి స్వామిలో దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. మధ్యాహ్నం బూరుగల గ్రామంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. సాయంత్రం రాచర్ల గ్రామంలో సచివాలయం ప్రారంభించిన అనంతరం మంత్రి జలదుర్గంలో రోడ్డు, షాదీఖానాను ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. రాత్రికి డోన్‌లో బస చేస్తారన్నారు. 17న శనివారం ఉదయం యర్రగుంట్ల రోడ్డులోని నగరవనంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. అనంతరం ప్యాపిలి మండలం వెంగళాంపల్లె చెరువు వద్ద నిర్మించిన పర్యాటక కేంద్రాన్ని, ఎస్ గుండాల గ్రామంలో టీటీడీ కల్యాణ మండపాన్ని మంత్రి ప్రారంభిస్తారని వివరించారు. ఆదేవిధంగా భోజనం అనంతర మధ్యాహ్నం వెంకటాపురం తుమ్మల చెరువు వద్ద నిర్మిస్తున్న పర్యాటక కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం ఆవులదొడ్డిలో అభివృద్ధి పనులు, రోడ్డును ప్రారంభించి పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాత్రి డోన్‌లో బస చేసి ఆదివారం ఉదయం 18వ తేదీ పార్టీ స్థానిక నాయకులతో సమీక్షలు జరిపి మధ్యాహ్నం నుంచి అనంతపురంకు బయలుదేరుతారని వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

బనగానపల్లె రూరల్ : వాహనచోదకులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణశాఖ అధికారి శివారెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని యనకండ్ల గ్రామ సమీపానున్న మైహోం సిమెంట్ పరిశ్రమలో విధులు నిర్వహించే లారీ డ్రైవర్లుకు జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ నిబంధనలు పాటించనందునే ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. డ్రైవర్లు డ్యూటీలో చేరేముందు తగిన విశ్రాంతి తీసుకోవాలని, మత్తుపదార్థలకు దూరంగా ఉండాలన్నారు. బనగానపల్లె ఎస్‌ఐ రామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు బీమా తప్పని సరిగా కలిగి ఉండాలని, వాహనం నడిపే సమయంలో ఎదుటి వాహనాలను కూడ దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐ తిమ్మరుసునాయుడు, అసిస్టెంట్ ఎంఈఐ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్టాప్ ఏర్పాటుకు స్థల పరిశీలన



అధికారులతో చర్చిస్తున్న చైర్మన్ రాజేష్

డోన్ : ఆర్‌టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కొండపేట శేగు సినిమా థియేటర్ ఎదురుగా నూతనంగా బస్టాప్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం అక్కడ అనువైన స్థలాన్ని డిపో మేనేజర్ శశిభూషణ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. బేతంచెర్ల, గోసానిపల్లె, కొచ్చెర్వు, రాయలచెరువు, యాడికి ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులు ఈ వేసవిలో అనువుగా ఉండేందుకు బస్టాప్‌ను ఏర్పాటు చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. ప్రస్తుతం బేతంచెర్ల రోడ్డులో ఉన్న బస్టాప్ రైల్వే డబ్లింగ్ పనుల మూలంగా తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేసిన ఆయన ప్రయాణికులందరూ శేగు థియేటర్ వద్ద ఏర్పాటు చేసే బస్టాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ జయరాం, డీఈ రసూల్, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి అంజాద్ ఉన్నారు.

హెల్త్ సెంటర్లను తనిఖీ చేసిన అధికారులు

డోన్ రూరల్ : మండల పరిధిలోని చనుగొండ్ల, దేవరబండ గ్రామాలలో మంగళవారం నంద్యాల జిల్లా పంచాయతీ పాలన అధికారి గంగాధర్, జిల్లా టీబీ ట్రీట్మెంట్ అధికారి డాక్టర్ వినయ్, పీపీఎం ఉమాపతి పర్యటించారు. హెల్త్ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ ముక్త గ్రామ పంచాయతీ బహుమతి ప్రధానం కొరకు టీబీ నివారణకు చేట్టిన చర్యలో భాగంగా లక్ష్యాలను సాధించినందుకు దేవరబండ, చనుగొండ్ల, ప్యాపిలి మండలంలోని బొంచెర్వుపల్లి గ్రామాలను అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే జిల్లా కమిటీ బృందాలు, లోకల్ కమిటీలతో అనుసంధానమై లక్ష సాధన కొరకు నిర్ణయించిన అంశాలు ప్రీసెంటివ్ టీబీ పరిక్ష, టీబీ నోటిఫికేషన్ సక్సెస్ రేట్ మొదలగు పారామీట్స్ అన్నింటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవరబండ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, డివిజన్ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, కొత్తబురుజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంభూపాల్, టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ అరుణ్‌కుమార్, కరిముల్లా, ల్యాబ్ సూపర్‌వైజర్ ఇమ్రాన్, ఏఎన్‌ఎం గీతా, కళ్యాణి, సీహెచ్‌సీ సంధ్యారాణి, సునీత, ధనలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట



వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత మెగా చెక్కును అందజేస్తున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, ప్రజా ప్రతినిధులు

బేతంచెర్ల: మహిళా సాధికరతకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, వారి ఆర్థికాభివృద్దే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శిరిడీ సాయి కల్యాణ మండపంలో 768 పొదుపు గ్రూపులకు ఎంపీడీఓ రవి ప్రసాద్, వైకేపీ ఏపీఎం రామాంజనేయులు, మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మిదేవి, కన్యాకుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత రూ.4.88 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు వారు అందజేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పొదుపు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం ఆర్థిక పురోగతి సాధిస్తాయనే నమ్మకంతోనే సీఎం వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్న వడ్డీ పథకాలను ప్రవేశ పెట్టి అక్కా, చెల్లెల్లకు అండగా నిలిచారన్నారు. సీఎం జగనన్న వైద్య, విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యనిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. ఎవ్వరి సిఫారసులేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వాదించాలని కోరారు.

రూ. 2500 కోట్లతో డోన్ నియోజకవర్గం అభివృద్ధి

ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మోడల్ నియోజకర్గంగా డోన్‌ను తీర్చిదిద్దారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి గుర్తు చేశారు. రూ. 2,500 కోట్లతో డోన్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. వాటర్ గ్రిడ్ పథకం కింద శాశ్వత ప్రాతిపాదికన గోరుకల్లు రిజ్వాయర్ నుంచి ఇంటింటికీ శుద్ధమైన నీరు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, వెంకి రెడ్డి, మురళీ, రవి ,ఎద్దులన్న, సర్పంచ్‌లు గుమ్మగాల్ల రాజు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, చిన్న మద్దమ్మ, ఎంపీటీసీలు వెంకట సుబ్బమ్మ, ఇందిర, కోఆప్షన్ మెంబర్ రహంతుల్లా , సీసీ లు సూరిబాబు, రామక్రిష్ణ, వెంకటేష్, మహేశ్వరి, నాగరాజు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా సీఎం



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని అమలు చేయడంతో పేద కుటుంబాలకు సీఎం అండగా నిలిచారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద నాల్గవ విడతల్లో నాకు రూ. 40 వేలు మాఫీ అయ్యింది. నా పెద్ద కుమార్తె మౌనిక ఎమ్మెస్సీ, రెండో కుమార్తె మైథిలి డిగ్రీ ఫైనల్ ఇయ్యర్, కుమారుడు రాజా ప్రదీప్ రెడ్డి డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. అమ్మ ఒడి, విద్యా దీవెన పథకాలతో పాటు సంక్షేమ పథకాలు అండగా ఉండటంతోనే మా పిల్లలు పెద్ద చదువులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ సాయంతో చాలా సంతోషంగా ఉన్నాం.

– మహేశ్వరీ, అంబాపురం గ్రామం

ఆర్థికాభివృద్ధికి అండగా జగనన్న



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అండగా నిలవడంతోనే ఆర్థికంగా నేను అభివృద్ధి చెందా. 2007 నుంచి పొదుపు గ్రూపు సభ్యురాలిగా ఉంటున్నా. 2019కి ముందు రూ.1. 40 లక్షల రుణం తీసుకున్నా. వైఎస్సార్ ఆసరా కింద నాల్గవ విడతలో నా రుణం మాఫీ అయ్యింది. దీంతో నేను గ్రామంలో పాలడైరీ, సప్లయర్స్ షాపు నిర్వహిస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్నా. నా పెద్ద కొడుకు డిప్లమో పూర్తి చేసి గ్రామంలోని సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తుండగా చిన్న కుమారుడు డిగ్రీ ఫైనల్ ఇయ్యర్ చదువుతున్నాడు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాయం మరువం.

– భూ లక్ష్మి, సిమెంట్ నగర్

అమృత్ భారత్ పథకంతో రైల్వే స్టేషన్ల అభివృద్ధి

డోన్ టౌన్ : అమృత్ భారత్ పథకం ద్వారా దక్షిణ మధ్య రైల్వే విభాగంలో 15 రైల్వే స్టేషన్లను అత్యాధునిక వసతులతో ఆధునీకరిస్తున్నట్లు గుంతకల్ డివిజన్‌లోని డోన్ సెక్షన్ చీఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో అమృత్ భారత్ కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు డోన్ రైల్వే స్టేషన్‌ను రూ.210 కోట్లతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. సామాజిక బాధ్యతగా విద్యార్థుల్లో చైతన్యం కల్గించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది రాజ్‌కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరం వరం



శిబిరానికి వచ్చిన ఓ మహిళతో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

బనగానపల్లె రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం మండలంలోని కైప గ్రామంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, ఈఓఆర్‌డీ గురుప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీఓ నల్లగట్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఖలీల్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




సంగపట్నంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీడీఓ మల్‌రెడ్డి

అవుకు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగపట్నంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఎంపీడీఓ సైతం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు మందులు పంపిణీ చేశారు.


ప్యాపిలి: ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సాయి మనోహర్, వైద్యాధికారులు వాణిశ్రీ, చెన్నకేశవులు సూచించారు. మంగళవారం స్థానిక నాలుగో సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు నరేశ్, దీపిక తదితరులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొందరిని డోన్, కర్నూలు తదితర వైద్యశాలలకు సిఫారసు చేశారు.

ప్రభుత్వ భవనాలు ముస్తాబు!


- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని




రూ. 8 కోట్లతో నిర్మించిన సువిశాలమైన సీసీ రోడ్డు, డివైడర్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్



రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం



రూ. 23.94 లక్షలతో అన్ని హంగులతో నిర్మించిన ఆర్‌బీకే



రూ. 20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్

కోవెలకుంట్ల: సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారు. కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో ఇటీవల కాలంలో ఏకంగా రూ. 10.67 కోట్లతోచేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. పట్టణంలోని ముదిగేడు చౌరస్తా నుంచి జమ్ములమడుగు టర్నింగ్ వరకు రూ. 8 కోట్లతో సీసీరోడ్డు, డివైడర్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టారు. రూ. కోటితో చౌడేశ్వరీ ఆలయం నుంచి పట్టణ శివారు వరకు సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, కల్వర్ట్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రహదారి పక్కన రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ. 23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు నూతన భవనాలు నిర్మించారు. అలాగే గాంధీనగర్‌లో రూ. 42 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ, సుంకులమ్మ గుడి సమీపంలో రూ. 21 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ, గుంజలపాడు రహదారిలో రూ. 20 లక్షలతో డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయి. ఈ మేరకు అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించనున్నారు. ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

సన్మానం



నారాయణ స్వామిని సత్కరిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఐదవ జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ వాల్ పోల్ట్ అండర్ 60 విభాగంలో కొచ్చెర్వు నారాయణ స్వామి ఉత్తమ ప్రతిభ కనభరచి తృతీయ స్థానంలో కాంస్య పతకం సాధించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కొచ్చెర్వు నారాయణ స్వామిని సన్మానించారు. కొచ్చెర్వుకు చెందిన ఆటో డ్రైవర్ నారాయణ స్వామి 56 వయసులో జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని ఈ సందర్భంగా డీఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు ప్రవీణ్‌కుమార్, అస్రర్ బాషా, పట్టణ ఎస్ఐ శరత్‌కుమార్ రెడ్డి, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు మధు, చంద్ర, రాము, భాస్కర్, యోగా, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.